# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి



తొర్రుర్, నవంబర్ 22(తరంగాలు):రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర,బోనస్ పొందాలని,సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అదితిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.అదేవిధంగా సన్న వడ్లకు ఈ పంట నుంచే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. పేదలకు,రైతాంగానికి మేలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్టు నాయక్, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, హనుమన్ల నరేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు,వివిధ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జేడీఏ అనురాధ



నర్సంపేట ఆర్సి,నవంబర్ 22 (తరంగాలు):నర్సంపేట పట్టణంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు విగ్నేశ్వర ఎఫ్ పిఓ నర్సంపేట నందు కొనుగోలు కేంద్రాన్ని జేడీఏ అనురాధ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన కాంట పద్ధతిలో కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు గంధం నరేందర్, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్స్ కార్యదర్శి బండారి దామోదర్, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ బత్తిని రాజేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల సాంబారెడ్డి ఎఫ్ పి ఓ అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి,కార్యదర్శి రెమిడీ శ్రీనివాస్,చిలువేరు వెంకటేశ్వర్లు,గంగడి రాజమల్ల రెడ్డి,చిలువేరు కొమ్మలు, కొమురయ్య, సూరయ్య, తౌటి వెంకటనారాయణ,శివకుమార్, రాజేందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు


# ఖమ్మం కాటన్ మార్కెట్ ను సందర్శించిన

## ఎంపీ వద్దిరాజు,మాజీ మంత్రులు తన్నీరు,పువ్వాడ,గంగుల.

ఖమ్మం ప్రతినిధి,నవంబర్22(తరంగాలు): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,చంద్రావతి, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర ప్రముఖులతో కలిసి శుక్రవారం ఉదయం ఖమ్మంలోని కాటన్ మార్కెట్ (పత్తి మార్కెట్)ను సందర్శించారు.మార్కెట్ మొత్తం కలియ తిరిగి రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా రైతులు మద్దతు ధర లభించడం లేదని,బోనస్ ఇవ్వడం లేదని,రైతుబంధు అందలేదని,రుణమాఫీ కాలేదని హరీష్ రావుకు తమ గోడు వెళ్లబోసుకున్నారు.










# ఉత్తమ ఎంపీడబ్ల్యూఎస్ వర్కర్‌గా కారోబార్ బేతాళమల్ల రమేష్




డోర్నకల్,నవంబర్22(తరంగాలు): నరసింహుల పేట మండల పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలలో కొన్ని సంవత్సరాలుగా కారోబార్గా విధులు నిర్వహిస్తున్న బేతాళమల్ల రమేష్ ఉత్తమ ఎంపీడబ్ల్యూఎస్ వర్కర్ గా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ఎంపీడబ్ల్యూఎస్ వర్కర్ గా ఎంపికైన బేతాళమల్ల రమేష్ కు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శాలువా కప్పి,సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రొద్దుటూరు మీటింగులో ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు,పువ్వాడ,గంగుల





ఖమ్మం ప్రతినిధి,నవంబర్22(తరంగాలు): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరులో జరిగిన బీఆర్ఎస్ మీటింగులో పాల్గొన్నారు.ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యపై పోలీసులు అక్రమ కేసు బనాయించి జైలుకు పంపిన విషయం తెలిసిందే.ఆయన్ను,అదే ఊరు నివాసి దివంగత ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు శుక్రవారం ప్రొద్దుటూరును సందర్శించారు.ఈ సందర్భంగా జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్యక్షతన బీఆర్ఎస్ సభ జరిగింది.ఈ సభలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని తూర్పారబట్టారు.పుల్లయ్య,ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ ఎల్లవేళలా కొండంత అండగా ఉంటుందని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు.అంతకుముందు ప్రొద్దుటూరు చేరుకున్న హరీష్ రావు,అజయ్ కుమార్, కమలాకర్, రవిచంద్ర,మధు, వెంకటవీరయ్య తదితర ప్రముఖులకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

# హసన్‌పర్తిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు





వర్ధన్నపేట,22నవంబర్,(తరంగాలు):వర్ధన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియ సురేఖ ఆధ్వర్యంలో శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు భరోసా కల్పిస్తున్నదని నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ సురేఖ తెలిపారు.వంద రూపాయల సభ్యత్వంతో రెండు సంసంవత్సరాలకు ఐదు లక్షల బీమా, మరియు కార్యకర్త అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యకర్త,వారి పిల్లల విద్య కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి వారి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని సభ్యులు, కార్యకర్తలు,నాయకులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అందరికీ స్వాగతం పలుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాసర సుధాకర్,యాదగిరి,రమేష్,సాయి,శీలం బాలకిషన్, యుగేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఒగ్గు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



చెన్నారావుపేట, నవంబర్22(తరంగాలు): ప్రభుత్వం ఒగ్గు కళాకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో గంగమ్మ పండుగ సందర్భంగా ఒగ్గు కళాకారులు డోలు,డమరుకం,గజ్జలతో సందడి చేశారు.ఈ సందర్భంగా జీఎంపీస్ జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి మాట్లాడుతూ గంగమ్మ, ఎల్లమ్మ,మల్లన్న పట్నాలు చేయడంలో కథలు చెప్పడంలో ఒగ్గు కళాకారులు ప్రత్యేకత అని అన్నారు.ఒగ్గు కళాకారులకు జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న వారి జీవన విధానంలో మార్పు జరగడం లేదని ఆవేదన చెందారు.ప్రభుత్వం వారిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 50 సంవత్సరాల నుండి వారికి ఐదు వేల రూపాయల పింఛన్ కేటాయించాలని, ఉచిత విద్య, వైద్యం వారి కుటుంబ సభ్యులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు చవ్వ రామస్వామి,జక్క వెంకన్న, కాసాని ఎర్రయ్య, పేరబోయిన నరేష్, కత్తుల రాజు, మల్లికార్జున, మరియు గ్రామ యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు